# DAV CENTRE FOR ACADEMIC EXCELLENCE

(UNDER THE AEGIS OF DAV COLLEGE MANAGING COMMITTEE, NEW DELHI)

## REGIONAL OFFICE, AP ZONE - A

## "TWO-DAYS ONLINE CAPACITY BUILDING PROGRAMME"

## TRAINING CYCLE-II 2025-2026

## DATES : 22-09-2025 to 23-09-2025

CLUSTER HEAD & TRAINING COORDINATOR

Mr. G.R.K.Prasad

Regional Officer, AP Zone - A




# రెండురోజుల కార్యశాల

## ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు

**అంశము: క్లాస్ రూమ్ మేనేజ్మెంట్(తరగతి గది నిర్వహణ)**

జోశ్యుల వెంకట సీతారామ శాస్త్రి

క్లాస్‌రూమ్ మేనేజ్మెంట్ (CLASSROOM MANAGEMENT) అంటే తరగతి గదిలో ఉపాధ్యాయుడు బోధన సమర్థవంతంగా జరిగేలా వాతావరణాన్ని క్రమబద్ధంగా నిర్వహించుకోవడం.



# తరగతి గది నిర్వహణ ముఖ్య ఉద్దేశాలు:

శాంతియుతమైన వాతావరణం సృష్టించడం -

- విద్యార్థులు శ్రద్ధగా వినే, నేర్చుకునే వాతావరణం ఏర్పరచడం.

అనుకూలమైన బోధన

- సమయాన్ని వృథా చేయకుండా, ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశం కల్పించడం.

శిష్టాచారం పాటించడం

- విద్యార్థులు క్రమశిక్షణతో ఉండేలా చేయడం.


# సహకారభావం పెంపొందించడం

ఉపాధ్యాయుడు-విద్యార్థుల మధ్య, అలాగే విద్యార్థులు-విద్యార్థుల మధ్య సత్సంబంధాలు కల్పించడం.





# సమర్థవంతమైన క్లాస్‌రూమ్ మేనేజ్మెంట్ పద్ధతులు:





## 1.ప్రణాళిక

పాఠానికి ముందే బోధనా సామగ్రి

సిద్ధం చేసుకోవడం.

# 2. స్పష్టమైన నిబంధనలు

తరగతిలో పాటించాల్సిన నియమాలు ముందే చెప్పడం.



1. ప్రవర్తన: ఉపాధ్యాయుడు చెప్పిన సూచనలను గౌరవంగా పాటించాలి. సహ విద్యార్థుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
2. హాజరు: సమయానికి తరగతికి హాజరు కావాలి.తరగతి మధ్యలో అనవసరంగా బయటకు వెళ్లరాదు.
3. చదువు: పుస్తకాలు, నోటుబుక్స్, పెన్/పెన్సిల్ వంటి అవసరమైన సామగ్రి తెచ్చుకోవాలి.హోమ్‌వర్క్, క్లాస్‌వర్క్ సమయానికి పూర్తి చేయాలి.ఉపాధ్యాయుని బోధన శ్రద్ధగా వినాలి.

## 4. కమ్యూనికేషన్

ప్రశ్నలు అడగాలనుకుంటే చేతిని పైకెత్తి అనుమతి తీసుకోవాలి.

ఇతరులుమాట్లాడుతున్నప్పుడు అడ్డుకోవరాదు.

తప్పుకాని, సరియగుసమాధానం కావచ్చు తెలిసిన సమాధానమును చెప్పుటకు వారిని ప్రోత్సహించడం.



5. క్రమశిక్షణ:

తరగతి గది శుభ్రత కాపాడాలి.

టేబుల్, బోర్డు, గోడలపై రాయకూడదు.

ఉపాధ్యాయుడు తరగతి గదిలో లేని సమయాన క్లాస్ లీడర్ మాటలను వినేలగా పిల్లలను సిద్ధం చేయడం



# ఆకర్షణీయమైన బోధన

**ఉదాహరణలు, కథలు, ఆటలు, టెక్నాలజీ వాడటం:**

పాఠ్యాంశమును బోధించే సమయంలో తత్కాలములో గల పరిస్థితులను గురించి చెప్పుట.
సందర్భానికి తగిన పురాణ,ఇతిహాసములలోని ... కథలను చెప్పుట

పదకేళి, వాక్యపూరణ, చిత్రవర్ణన, చిత్రసంభాషణ, దత్తపది, పొడుపుకథలు, సంభాషణను జాతీయాలు-సామెతలను ఉపయోగించి చేయుట .
డిజిటల్ క్లాస్ సౌకర్యమును ఉపయోగించి, పాఠ్యాంశమునకు సంబంధించిన అంశములను మరియు విద్యార్థుల నైతికతను, సామర్థ్యములను పెంచే అంశములను చూపుట. ఆ అంశముపై చర్చను నిర్వహించుట.


# విద్యార్థులలో చురుకుదనం పెంచుటకు..

1. ప్రతి ఒక్కరికీ తరగతి చర్చలో పాల్గొనే అవకాశం ఇవ్వడం
2. ఉపాధ్యాయుడు ఎక్కువగా ప్రశ్నలు అడగాలి.
3. గ్రూప్ యాక్టివిటీలు జంటలుగా, గుంపులుగా పనులు చేయించాలి. ప్రాజెక్టులు, రోల్‌ప్లేలు, చర్చలు ఇవ్వాలి.






# ఉపాధ్యాయుడి పాత్ర:



# చివరిగా ఉపాధ్యాయుడు అంటే .....

జ్ఞానం: బోధించే విషయంపై పూర్ణ అవగాహన కలిగి ఉండాలి.

ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే శిల్పి.

నిబద్ధత: బోధనను ఒక కర్తవ్యంగా భావించి నిబద్ధతతో నిర్వర్తించాలి.

సహనం: విద్యార్థుల వివిధ ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పగలగాలి.

ప్రేరణ:విద్యార్థులను మంచి దారిలో నడిపించే ప్రేరణాత్మక వ్యక్తిగా ఉండాలి.

శ్రద్ధగల శ్రోత: విద్యార్థుల భావాలు, సమస్యలను ఆసక్తిగా వినాలి.

క్రమశిక్షణ: తనలో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి.


ధన్యవాదాలు